# తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council Vide G.O. Ms.No. 287 GAD Dt. 09.07.1997

**(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)**

Chennupati Bhavan,Gaganmahal Road No.7, Domalguda, Hyd.-29;Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

అధ్యక్షులు : ఎ.నర్సిరెడ్డి,ప్ర.ఉ. 9490300678

ప్రధానకార్యదర్శి : చావ రవి,స్కూ.అ. 9490300571


ప్రచురణార్థము

**Date: 16-11-2016**

## సిపియస్ రద్దుకై నవంబర్ 29న చలో ఢిల్లీ

చందాతో కూడిన పింఛను విధానం (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) (సిపిఎస్) రద్దు చేయాలని, పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ భారత పాఠశాల ఉపాధ్యాయుల సమాఖ్య (ఎస్‌టిఎఫ్ఐ) నవంబరు 29న ఢిల్లీలో నిర్వహిస్తున్న "మార్చ్ టు పార్లమెంట్" ర్యాలీలో రాష్ట్రం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు.

2004 జనవరి నుండి కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు, 2004 సెప్టెంబరు నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పింఛను విధానం అమలు జరుపుతున్నారు. అందుకు సంబంధించిన పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని 2013 సెప్టెంబరులో పార్లమెంటు ఆమోదించింది. దేశవ్యాప్తంగా త్రిపుర, బెంగాల్ మినహా అన్ని రాష్ట్రాలలో సిపిఎస్ విధానమే అమలు జరుపుతున్నారు. పింఛను భిక్షకాదు హక్కు అని 1982లోనే సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ తీర్పును ఖాతరు చేయకుండా పెన్షన్ నిధిని ప్రైవేటీకరించి ఉద్యోగులకు పింఛను గ్యారంటీ లేకుండా చేశాయి. ఇటీవల కాలంలో మరణించిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాలకు ఆసరాపింఛను కంటే తక్కువమొత్తం నెలవారీ పింఛనుగా అందుతుండటంతో ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నది. అదిచూసిన ఉద్యోగ, ఉపాధ్యాయులలో వారి కుటుంబాల సామాజిక భద్రతపై తీవ్రమైన ఆందోళన నెలకొన్నది.

ఈ నేపథ్యంలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) సిపిఎస్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్త దశలవారీ పోరాటానికి పిలుపునిచ్చింది. ఆ క్రమంలోనే ఈ నెల 29న ఢిల్లీలో పార్లమెంటు వద్దకు ర్యాలీని నిర్వహిస్తున్నది. ఈ ర్యాలీలో పాల్గొనటం కొరకు తెలంగాణ రాష్ట్రం నుండి టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో వేయిమంది ఉపాధ్యాయులు ఈ నెల 27న బయలుదేరి ఢిల్లీ వెళ్ళనున్నారని ఎ.నర్సిరెడ్డి, చావ రవిలు తెలిపారు.

(ఎ.నర్సిరెడ్డి)
అధ్యక్షులు

(చావ రవి)
ప్రధాన కార్యదర్శి